# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 31, మే 2023 | 8 పేజీలు


## సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయండి



- నిర్మల్ నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి అల్లోల

2 లో..

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త*

నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కోరారు. నిర్మల్ పట్టణం దివ్యాగార్డెన్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి... సాధ్యం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి





2 లో..

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర నిరుపేదల పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ మంత్రి క్యాంపు కార్యాలయంలో వైద్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ఎంపిహెఎ యల్టీ ఫార్మాసిస్ట్ ఉద్యోగులను ప్రభుత్వం ఇటీవల క్రమబద్ధీకరణ చేసిన సందర్భంగా వారు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా వారు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలా భిషేకం చేశారు.

2వ పేజీలో...

## జూన్ 3న రైతు దినోత్సవం ఘనంగా..... నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

2 లో..





*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3న నిర్వహించే రైతు దినోత్సవం ఘనంగానిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్పరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావుతో కలిసి అన్ని మండలాల ఎంపీడిఓలు, తహసీల్దార్లు, వ్యవ సాయా ధికారులతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వ హించారు.

## బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి అన్ని విధాల అభివృద్ధికి.. కృషి చేస్తాం




వివరాలు 2 లో..

- -కాసిపేట1,2 శాంతిఖని గనులను బెల్లంపల్లి పరిధిలోకి తెస్తాం
- -ఆలస్యంగా విదులకు వచ్చిన 15 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ
- -విధులకు వచ్చి వెళ్లిన డెంటిస్ట్ సస్పెన్షన్ ఆదేశాలు
- -సింగరేణి డైరెక్టర్ పా ఎన్.బలరాం నాయక్



*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

ప్రస్తుతం మందమర్రి ఏరియాలో ఉన్న శాంతిఖని, కాసిపేట 1,2 బొగ్గుగనులను పరి పాలన సౌలభ్యం కొరకు బెల్లంపల్లి విలీనం చెయ్యాలని సింగరేణి సంస్థ యోచిస్తున్నట్లు డైరెక్టర్ పా ఎన్.బలారాం నాయక్ చెప్పారు. మంగళవారం బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## ఓటర్ జాబితా ప్రక్రియలో రాజకీయ పార్టీల పాత్ర ముఖ్యమైనది

జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ఓటర్ జాబితా తయారీ ప్రక్రియలో రాజకీయ పార్టీల పాత్ర ప్రాముఖ్యమైందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంలో కలిసి రెండవ ఓటరు జాబితా సవరణపై వివిధ పార్టీ ప్రతినిధుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

**మొదటి పేజీ తరువాయి :** తెలంగాణ రాష్ట్ర నిరుపేదల పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ మంత్రి క్యాంపు కార్యాలయంలో వైద్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ఎంపిహెచ్ఎ యల్టీ ఫార్మాసిస్ట్ ఉద్యోగులను ప్రభుత్వం ఇటీవల క్రమబద్ధీకరణ చేసిన సందర్భంగా వారు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా వారు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నిరుపేదల పెన్నిది



ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఇచ్చిన మాట తప్పని గొప్పవ్యక్తి అని, ఈరోజు తెలంగణ రాష్ట్రంలో అన్ని శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని తెలంగాణ ఉద్యమ సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. మరోవైపు గతంలో ఏ ప్రభుత్వం కఊడా చెయ్యలేని పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న ప్రజల కోసం 33 జిల్లాల్లో కోర్టులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఎక్కడో కేసు అయితే ఇంకా సుమారు 100 కిలోమీటర్ల దూరంలో కోర్టులు ఉండేవని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని, ఏ జిల్లాకు ఆ కోర్టును మంజూరు చేయడం జరిగిందని, మరోవైపు మతాలకు అతీతంగా దేవాలయాలు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నిర్మల్‌కు మెడికల్ కాలేజీ వచ్చిందని, నర్సింగ్ కాలేజ్ కూడా రాబోతుందని మంత్రి తెలిపారు.

# బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తాం

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :** ప్రస్తుతం మందమర్రి ఏరియాలో ఉన్న శాంతిఖని, కాసిపేట 1,2 బొగ్గగనులను పరిపానల సౌలభ్యం కొరకు బెల్లంపల్లి విలీనం చెయ్యాలని సింగరేణి సంస్థ యోచిస్తున్నట్లు డైరెక్టర్ పా ఎన్.బలారాం నాయక్ చెప్పారు. మంగళవారం బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడారు. ఈ ప్రాంతాల కార్మికులకు బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలోనే వైద్య చికిత్స అందిచేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి పరిధిలోకి కార్మికులను చేరుస్తామన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్, స్త్రీ, మెయిల్ వార్డులను, అత్యవసర చికిత్స విభాగాలను ఆయన పరిశీలించారు. రోగులకు అందుతున్న సౌకర్యాలపై ఆతా తీశారు. ఆసుపత్రిలో మంచి గాలి వెలుతురు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జియంకు సూచించారు. ఈ ఆసుపత్రిలో వెంటనే గైనిక్ విభాగంలో పనిచేయని డాగర్ కంపనీకి చెందిన బాయిల్స్ ఆపరేటర్ మిషన్‌ను తొలగించాలని ఆదేశించారు. ఈ మిషన్ వెంటనే తొలగించి దీని స్థానంలో కొత్త మిషన్‌ను మంజూరు చేస్తున్నట్లు డైరెక్టర్ ప్రకటించారు. ఈ ఆసుపత్రిలో గైనిక్ వార్డును జూన్ రెండవ తేదీలోగా ప్రారంభించాలని ఇంచార్జి వైద్యాధికారిని ఆదేశించారు. ఆసుపత్రి భవనాన్ని పూర్తిగా ఆధునీకరించాలని బెల్లంపల్లి ఏరియా జియం గాజర్ల దేవేందర్‌ను, డీవైజిఎం సివిల్‌ను డైరెక్టర్ పా ఆదేశించారు. ఈ ఏరియాలో రానున్న రోజుల్లో గోలేటి మొగా ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ వస్తుందని దీంతో భవిష్యత్తు దృష్ట్యా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో వైద్య నిపుణుల నియామకం, ఆసుపత్రి భవనం ఆధునీకరించి



అవసరం ఉన్న పరికరాలు తెప్పించాలని, కార్మికులకు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందిచండమే సంస్థధ్యేమన్నారు. వెంటనే గైనిక్ వార్డును ప్రారంభించేలా చర్యలు చేపట్లాని డైరెక్టర్ పా జియంను ఆదేశించారు. కాగా తాను ఆసుపత్రిని సందర్శించిన సమయంలో ఆలస్యంగా విధులకు వచ్చిన 15 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అంతే కాకుండా విధులకు వచ్చి బయటకు వెళ్లిన ఆసుపత్రి డెంటిస్ట్‌ను సస్పెండ్ చేస్తూ జియం ఆదేశాల జారీ చేసినట్లు డైరెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రికి చికిత్సకు వచ్చే కార్మికుల పట్ల వారి కుటుంబికుల పట్ల లాంగ్ స్టాండింగ్‌గా ఇక్కడే పని చేస్తున్న ఓ మహిళా వైద్యురాలు, మహిళా ఫార్మసిస్టులు, పేషెంట్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొందరు వైద్య సిబ్బంది పేషంట్లను పట్టించుకోవడం లేదని కనీసం బీపి కూడా చూడటం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. వీరి తీరుపై డైరెక్టర్ పా ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి పై కఠీన చర్యలు తీసుకుంటామని అన్నారు. విధుల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్న వారు ఎందుకిలా చేస్తు న్నారు. పద్దతులు మార్చుకోవాలని హెచ్చరించారు. బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రికి పూర్వ వైభవం తెస్తామని ఇది రెఫరల్ ఆసుపత్రిగా కాకుండా అన్ని రకాల చికిత్సలు అందించే ప్రధాన ఆసుపత్రిగా అభివృద్ధి పరుస్తామని స్పష్టం చేశారు. ఆ తర్వాత డైరెక్టర్ పా తిలక్ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. తిలక్ స్టేడియంను ఆధునీకరంచాలని, బూథా గెస్ట్ హౌస్, బ్రిటిష్ కాలం నాటి పాత జియం బంగ్లాను ఆధునికరించి వినియోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు.

**-బెల్లంపల్లి ఏరియాలో పనిచేస్తున్న సిబ్బందికి ఇక్కడే క్వార్టర్‌లు ఇవ్వాలి....**

బెల్లంపల్లి సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న కార్మికులకు బెల్లంపల్లి పట్టణంలోని స్టేషన్ రోడ్ కాలనీలో క్వార్టర్లు ఇవ్వాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ పా బలరాం నాయక్‌ను హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఎండి ఓజీయార్ కోరారు. సింగరేణి క్వార్టర్‌లలో ఉంటున్న ప్రైవేట్ వ్యక్తులను ఖాళీ చేయించాలని బెల్లంపల్లి జియం కార్యాలయం ఏర్పాటు చెయ్యాలని డైరెక్టర్‌ను కోరారు. ఇందుకు స్పందించిన డైరెక్టర్ పా మందమర్రి ఏరియా జియంకు ఫోన్ చేసి మట్లాడారు. బెల్లంపల్లి స్టేషన్ రోడ్డు కాలనీలో సింగరేణి క్వార్టర్‌లలో ప్రైవేట్ వ్యక్తులను ఖాళీ చేయించాలని జియంను ఆదేశించారు. ఆయన వెంట ఏరియా ఆసుపత్రి ఇంచార్జి డివైసిఎంఓ డాక్టర్ రాజేశ్వర్ రావు, డిజిఎం సవిల్ సతీష్ బాబు, పర్సనల్ మేనేజర్ లక్ష్మణ్ రావు, టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా ప్రక్రియలో రాజకీయ పార్టీల పాత్ర ముఖ్యమైనది

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :** ఓటర్ జాబితా తయారీ ప్రక్రియలో రాజకీయ పార్టీల పాత్ర ప్రాముఖ్యమైందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంలో కలిసి రెండవ ఓటరు జాబితా సవరణపై వివిధ పార్టీ ప్రతినిధుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలు రాజకీయ పార్టీల పాత్ర ప్రాముఖ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుండి జూన్ 23వ తేదీ వరకు బీఎల్‌ఓలు ప్రతీ ఇంటికి సందర్శించి ఓటర్ నమోదు ప్రక్రియ చేపడతారని తెలిపారు. ఇదే సందర్భంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఓటరు జాబితా తయారిలో ప్రత్యేక పాత్ర పోషించా లన్నారు. పోలింగ్ కేంద్రానికి దూరంగాఉన్న ఓటర్లను గుర్తించి దగ్గర్లో ఉన్న పోలింగ్



కేంద్రాల్లో వారి పేరు నమోదు కోసం అవసరమైన దరఖాస్తును సమర్పించేలా రాజకీయ పార్టీ నాయకులు కృషిచేయాలన్నారు. ఓటరు జాబితాలో తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సెప్టెంబర్ నెలలో రెండు శనివారాలు, రెండు ఆదివారాలు ఓటరు నమోదు ప్రక్రియ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో పార్టీలో ప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరించి నాణ్యమైన ఓటర్ జాబితా తయారయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యాలయంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ ప్రమోద్, ఎలక్షణ డిటి జితేందర్, అన్ని పార్టీ ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయండి

*నిర్మల్ జిల్లా నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కోరారు. నిర్మల్ పట్టణం దివ్యాగార్డెన్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూన్ 4న నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, పార్టీ జిల్లా కార్యాలయాన్ని సీఎం ప్రారంభిస్తారని, అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. సభకు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని ఆయనపై అభిమానంతో ప్రజలు భారీగా సమావేవానికి హాజారుకావాలని కోరారు. అన్ని గ్రామాల నుంచి ప్రజలను సభకు తీసుకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.

# జూన్ 3న రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :*



**మొదటి పేజి తరువాయి :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3న నిర్వహించే రైతు దినోత్సవం ఘనంగానిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్పరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావుతో కలిసి అన్ని మండలాల ఎంపీడిఓలు, తహసీల్దార్లు, వ్యవసాయాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3వ తేదీన నిర్వహించే రైతు దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 70 రైతు వేదికల్లో కార్యక్రమాలు నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా రైతు వేదికల పరిధిలోని కనీసం 1000 మంది రైతులు వచ్చేలా చూడాలన్నారు. రైతులతో ర్యాలీలు నిర్వహించాలన్నారు. రైతుబంధు ప్రారంభమైనప్పటికి నుండి ఇప్పటి వరకు చేసిన సంక్షేమం గురించి అధికారులు మాట్లాడడంతో పాటు రైతులతో తమ అభిప్రాయాలు చెప్పించాలన్నారు. దశాబ్ది ఉత్సవాలను ఆది నుండి ముగింపు వరకు విజయవంతం చేయడంతో ప్రతి అధికారి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, అన్ని మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిని కలిసిన ఆడే గజేందర్

*నేరడిగొండ, ప్రభాతవార్త:*

టీపీసీసీ అధ్యక్షుడు మల్కాజ్గిరి ఎంపీ శ్రీ రేవంత్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. పార్టీ చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి చర్చించారు. అలాగే రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ తరపున మరిన్ని కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని, వాటన్నింటికీ సిద్దంగ ఉండాలని, ప్రజా సంక్షేమ కోసం ప్రజల తరపున ముందుండి ప్రభుత్వంతో పోరాటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని నియోజక వర్గంలోని జరుగుతున్న అన్ని కార్యక్రమాలను టీపీసీసీ గమనిస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పడం జరిగింది. అలాగే పార్టీ కోసం మరింత కష్టపడాలని, కష్టపడ్డ వారి టీపీసీసీ అధ్యక్షుడిగా అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు. అలాగే జూన్ 18న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలో నియోజక వర్గంలో 20వేల మంది యువతీ యువకులను పాల్గొనేలా చేయాలని చెప్పడం జరిగింది.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



ఐఏయువైఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మంగళవారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ప్రారంభించారు. 11వ వార్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ యువ సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఐఏయువైఎస్ఏ (ఇంటర్నేషనల్ ఓమౌజయ యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంతో పాటు వివిధ మండలాల్లో యువత కోసం ప్రత్యేకంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలోనఇ నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న టోర్నీకి మంగళవారం మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓమౌజయ వారి సంస్థ ద్వారా ఈ క్రీడా కార్యక్రమం జరగడం చాలా హర్షనీయమని, యువత కొరకు నిరంతరం సేవలు అందిస్తున్న సంస్థ కృషిని అభినందించారు. మున్ముందు మీరుచేసే సేవల్లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రసిడెంట్ తిరుమల ఋషి, వర్కింగ్ ప్రసిడెంట్ పురుషోత్తం, నిర్మల్ ఇంచార్జి పురుషోత్తం, కృష్ణ, హుస్సేన్ భాషా, నర్సయ్య, రత్నాకర్, శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





18 సంవత్సరాల తర్వాత సోన్ మండల కేంద్రంలో గల మున్నూరుకాపు సంఘ భవనంలో పూర్వవిద్యార్థులందరూ ఒకేచోట కలిశారు. వారంతా నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-2006 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఎవరికి అనుగుణంగా వారు ఉన్నత చదువులు చదివి, కొందరు ఉద్యోగంలో స్థిరపడ్డారు. కొందరు వ్యాపారాలు, వ్యవసాయంలో కొనసాగుతున్నారు. వారు మంగళవారం రోజున ఏర్పాటుచేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో వారి ఆత్మీయతను పంచుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులు పత్తిశివప్రసాద్, రమణయ్య స్వామి, గాండ్ల రాజేశ్వర్, సురేష్ కుమార్,అశోక్, గంగాధర్, మోహన్‌రెడ్డి, మహేష్ చందర్‌లను బస్టాండ్ నుంచి భాజా భజంత్రీలతో సభ వేదిక వరకు ఆహ్వానిస్తూ సభ వేదికలో శాలువతో సన్మానించారు. అనంతరం అందరూ సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు, జిలుగు, జనుము విత్తనాలు పంపిణీ

బుగ్గారం,ప్రభాతవార్త :



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సోదరులకు సబ్సిడీపై జీలుగ, జనుము, విత్తనాలను పంపిణీ చేసిన బుగ్గారం మండల ఎంపిపి, జెడ్పీటిసి బాధినేని రాజమణి-రాజేంధర్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వానా కాలం పంటలు వేసే ముందు,భూసారం పెంచేందుకు ప్రతియేటా రైతులకు పచ్చిరొట్ట ఎరువులుగా ఉపయోగపడే జీలుగు,జనముల విత్తనాలు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంక్షేమమే ధ్యే యంగా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్య క్రమంలో బుగ్గారం మండల వైస్ ఎంపిపి సుచెందర్, ఉప సర్పంచ్ రామ కృష్ణ, రైతుబంధు మండల కో కన్వీ నర్ సత్య నారా య ణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రెహ్మాన్, విద్య కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్, వార్డు సభ్యులు నక్క జితేంధర్, సర్పంచులు, ఎంపి టిసిలు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపిడివో

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంతోపాటు మండలంలోని కారేగామ్ గ్రామంలో గల గ్రామ ఉపాధిహామీ నర్సరీలను మంగళవారం మండల ఎంపిడివో సురేష్‌బాబు పరిశీలించారు. ఈసందర్భంగా మొక్కల పెంపకాన్ని పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. మొక్కల పెంపకాన్ని పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. వేసవికాలం దృష్ట్యా మొక్కలకు ప్రతీరోజు నీరు పోయాలని సూచించారు. ఈ కార్యక్రమలో ఏపివో శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారం తోటల నిర్వహణపై అవగాహన

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని బేల్‌తరోడా గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లకు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రౌండ్ మోడల్ పోషకాహార తోటల నిర్వహణ గురించి మంగళవారం అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటి వద్ద గల ఖాళీ స్థలంలో కూరగాయలు పండించుకోవడానికి విత్తనాలను అందిస్తామని, ప్రతీ ఒక్కరూ ఇంటివద్ద వృధా అయ్యే నీటిని కూరగాయల తోటలోకి మళ్లించుకుని సేంద్రియ విధానంలో సాగు చేసుకోవాలని సీఆర్డీ ప్రతినిధి కాస దత్తు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనిత, గ్రామాల వారీగా అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గోదావరి హారతి పోస్టర్ల ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జూన్ 3న నిజామాబాద్ జిల్లా కందకుర్తిలో ప్రారంభం కానున్న గోదావరి హారతి ఉత్సవాల పోస్టర్‌ను మంగళవారం నాడు బీర్‌పూర్‌లో గోదావరి హారతి జగిత్యాల జిల్లా యాత్ర ప్రముఖ్ నరేంద్రపన్నీరు ఆవిష్కరించారు. కంద కుర్తిలో ప్రారంభమై బాసర,మెర్తాడు,గుమ్మిరాల, ధర్మపురి, కాళేశ్వరం, నాగారం మీదుగా భద్రాచలం వరకు ఈ యాత్ర కొనసాగు తుందని నరేంద్ర తెలిపారు.యాత్ర జూన్ 5న సాయంత్రం నాలుగు గంటలకు ధర్మపురి చేరుకుంటుంది.గోదావరి నదీ జలాలు కలుషితం కాకుండా తీసుకోవాల్సి న చర్యలపై నదీతీరం ప్రాంతాలలో చర్చా గోష్టులు నిర్వహించి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో గోదావరి హారతి జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీనివాస్,బిజెపి బీర్‌పూర్ మండల అధ్యక్షులు మేడ జనార్ధన్,బిజెపి జిల్లా నాయకులు భోగ శ్రావణి,పడాల తిరుపతిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి అప్పల జలేంధర్,ప్రముఖ గల్ఫ్ ఎన్నారై ఉట్నూరి రవి,కట్ట నవీన్,దీటి వెంకటేష్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం నిర్మల్-భైంసా జాతీయ రహదారి దిలావర్‌పూర్ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ వద్ద జరిగింది. స్థానిక ఎస్సై గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం దిలావర్‌పూర్ మండలం గుండం పల్లి గ్రామానికి చెందిన గైని గణేష్(18) అనే యువకుడు తన మొబైల్ ఫోన్ బాగు చేయించుకోవడానికి మధ్యాహ్నం సమయంలో గ్రామం నుంచి నిర్మల్ వైపుకు టిఎస్ 18ఇ 5944 ద్విచక్ర వాహనంపై బయలుదేరి దిలావర్‌పూర్ పెట్రోల్ బంక్ సమీపంలోకి చేరుకోగానే మృతుని ముందు వెళ్తున్న ఆటో టిఎస్ 18టి 2553 నడుపుతున్న నవీన్ తన ఆటోను ఎటువంటి ఇండికేటర్ ఇవ్వకుండా అకస్మాత్తుగా కుడివైపుకి తిప్పడంతో ఆటో ముందు భాగానికి మృతుని వాహనం ఢీకొని ఆటో గాజుముక్క మృతుని మెడను కోయడంతో అక్కడికక్కడే మృతిచెందాడని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై దేవేంధర్ అన్నారు. తాగి వాహనాలు నడిపిన 22 మంది వాహనదారులపై కేసు నమోదు చేయగా, మంగళవారం వారిని జిల్లా ప్రత్యేక కో ర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. తాగి వాహనాలు నడిపిన 22 మంది వ్యక్తులలో ఇద్దరికి మూడు రోజుల జైలుశిక్ష విధించగా, మిగతా 20 మందికి 21,900 రూపాయల జరిమానా విధించామని ట్రాఫిక్ ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వ సమావేశంలో నా గొంతునొక్కిన ప్రజాక్షేత్రంలో నా గొంతు నొక్కలేరు

### - జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం రోజు జరిగిన జిల్లా జడ్పి సమావేశంలో సారంగాపూర్ జడ్పిటిసి సభ్యులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని క్వింటాల్‌కి 10 కేజీల ధాన్యం ట్రాన్స్‌పోర్టు కోసం 40 కేజీల సంచికి 10 రూపాయల చొప్పున వసూలు తూకంలో జరుగుతున్న అవినీతి గురించి రోజుల తరబడి రైతన్నలు వడ్లకుప్పల దగ్గర పడిగాపులు కాస్తున్న విషయంలో ప్రశ్నిస్తున్న సమయంలో మైక్ కట్ చేసి అడ్డుకోవడంతో మంత్రి ముందే మైక్ విసిరిపారేసి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడడానికి సమయం ఇవ్వకపోవడంతో జడ్పి సమావేశాన్ని బైకాట్ చేసి బయటకు వచ్చేశారు.

## తిర్మలాపూర్‌లో పచ్చని చెట్ల కళకళ

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలోకి వెళ్లే రోడ్డుకి ఇరువైపులా పచ్చని చెట్లతో కనులవిందు చేస్తున్నాయి. పచ్చనిచెట్లు ఆహ్లాద కరంగా కనిపిస్తుంది. రోడ్డుకిరువైపులా వరుసగా ఉండటంతో వాతావరణం ప్రకృతి ఎంతో చూడటానికి కనులకు ఇంపుగా కనిపిస్తున్నాయి.స్థానిక సర్పంచ్ పద్మ మల్లేష్‌యాదవ్ కృషి ఫలితంగా చెట్లు ఏపుగా పెరిగాయి.

# రాబోయే ఎన్నికల్లో లోకల్ వాళ్లకు మాత్రమే టికెట్ ఇవ్వాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త




బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాబోవు ఎన్నికలలో బెల్లంపల్లి నియోజకవర్గం మాత్రమే టికెట్ ఇవ్వాలని నాన్‌లోకల్ వాళ్లకు ఇవ్వద్దని మాట్లాడారు. ఎన్నికలు వస్తున్నాయి అంటేనే నాన్‌లోకలన వాళ్లు సూటన కేసులు పట్టుకొని వచ్చి పోటీ చేస్తామని చూస్తున్నారు ఒకవేళ గెలిచిన తర్వాత వారు సూట్ కేసులు పట్టుకొని వచ్చి పోటీ చేస్తామని చూస్తున్నారు. ఒకవేళ గెలిచినా తర్వాత వారు హైదరాబాదులో సెట్ అవుతారు కార్యకర్తలకే కానీ సామాన్య ప్రజలకే కానీ ఏదైనా సమస్య వస్తే ఎమ్మెల్యే పిఏ కో, గన్ మెన్ కో, డ్రైవర్ కో వారి ఫోన్ నెంబర్లు కనుక్కొని, వారెక్కడున్నారో తెలుసుకుని ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లేసరికి మూడు నాలుగు రోజుల సమయం పడుతుంది. అందుచేతనే లోకల్ వాళ్లకి టికెట్ ఇస్తేనే ఓ కార్యకర్తకైనా, ఓ మహిళకైనా, సామాన్య ప్రజలకైన ఏ సమస్య వచ్చినా అర్ధరాత్రి వెళ్లి ఎమ్మెల్యేను కలిసి వారి సమస్య చెప్పుకుంటే తొందరగా పరిష్కారం జరుగుతుంది. ముందు జరిగిన ఎన్నికలలో నాన్ లోకల్ అభ్యర్థిని నమ్మి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు 45వేల ఓట్లు వేశారు. కానీ ఎన్నికలలో ఓటమిపాలై వెళ్లిపోయారు. అందుకని బెల్లంలప్లి నియోజకవర్గ ప్రజలందరూ కోరుకునే విషయం లోకల్ వాళ్లకు టికెట్ ఇస్తేనే గెలిపించుకుంటాము అని అంటున్నారు. పిఐసిసి కాని ఏఐసిసి గుర్తించి లోకల్ వాళ్లకే పనిచేసే వాళ్లకె టికెట్టు ఇవ్వాలని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఐదుగురు అభ్యర్థులను ఎంపిక చేశారు, మా ఐదుగురిలో ఎవరికి టికెట్ ఇచ్చినా అందరం కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటాం ప్రజలకు ఎల్లవేళలా ప్రజలకు సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంకటి శ్రీనివాస్, వేముల కృష్ణ, బండి ప్రభాకర్, చిలుముల శంకర్, రొడ్డ శారద, నాతర స్వామి, ముడిమడుగుల మహేందర్, ఎలుక ఆకాష్, మీనుగు సరోజ, బాకం మల్లేష్, రేగుంట రాజలింగు, సూరం దామోదర్, శివశంకర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నా భార్యను లైంగికంగా వేధించాడని అంతమొందించా

మందమర్రి, ప్రభాతవార్త



ఈ నెల 27వ తేదీన నార్లపూర్ గ్రామానికి చెందిన ముంజంపల్లి పోశం తండ్రి బొందయ్య వయసు 49 సంవత్సరాలు అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన ముంజంపల్లి సురేష్ తండ్రి రాజయ్య వయసు 32 సంవత్సరాలు అనే వ్యక్తి కొట్టి చంపడం జరిగింది. దీనికి గల కారణాలను ఈ రోజు మందమర్రి పోలీసన స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి వివరిస్తూ మృతుడు ముంజంపల్లి పోశం. అతని భార్య 20 సంవత్సరాల క్రితమే చనిపోవడం వలన అతనొక్కడే నార్లపైర్ గ్రమాంలో తన ఇంట్లో ఉంటున్నాడని బంధువైన ముంజంపల్లి సురేష్ తన భార్య పిల్లలతో కలిసి గత ఏడు సంవత్సరాల నుండి మృతుడు ముంజంపల్లి పోశం ఇంటి వద్దనే ఉంటున్నారని అందరు కలిసి కొంతకాలం బాగానే ఉన్నారని మృతుడు మద్యం తాగి వచ్చి తన భార్యను ఇష్టం వచ్చిన మాటలు తిడుతూ తన కోరిక తీర్చమని వేధించాడని అది తట్టుకోలేక నేరస్తుడు సురేష్ వీడు బ్రతికుంటే నాభార్యకి ఎప్పటికైనా ప్రమాదమని రక్షణ ఉండదని భావించి కట్టెతో విపరీతంగా కొట్టి గొడకు తలను బలంగా కొట్టడం ద్వారా తలకు తీవ్రమైన గాయమై రకతనం కారి చనిపోవడం జరిగిందని తెలిపారు. నేరస్తుడు పోలీసులకు దొరకకుండా పారిపోయినప్పటికి ఏదో ఒక రోజు పోలీసులు పట్టుకుంటారని భావించి ఈ రోజు పోలీసు స్టేషన్‌లో లొంగిపోవడం జరిఇందని అన్నారు. మృతుని సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసును డిసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ పర్యవేక్షణలో బెల్లంపల్లి ఎసిపి సదయ్య మంమర్రి సీఐ మహేందర్ రెడ్డి, చంద్రకుమార్, మందమర్రి ఎస్సై రామన్న, హెడ్ కానిస్టెబుల్ అజయ్ కుమార్, కానిస్టేబుల్ సంపత్, మహేష్, రవి, అనిల్ కుమార్, హోంగార్డు ఆఫీసర్ జి.రమేష్ మొదలగువారు చాకచక్యంగా వ్యవహరించడం జరిగింది వారిని డీసీపీ అభినందించారు.

# శ్రీ విఘ్నేశ్వర సహిత ధ్వజస్థంభ ప్రతిష్టాపన సందర్భంగా మహిళల భారీ ర్యాలీ

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త







బెల్లంపల్లి పట్టణంలోని మార్కెండేయ దేవాలయంలో పద్మశాలి సమాజం శ్రీ విఘ్నేశ్వర సహజత ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 2వేల మంది పద్మశాలిలు కలశపూజ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి ఏరాయా సింగరేణి జియం గాజర్ల దేవేందర్‌లు 501 కలశాలతో మహిళలు చేపట్టిన శోభా యాత్రను జెండా ఊపి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల శోభాయాత్రతో బెల్లంపల్లి మెయిన్ బజార్ సందడిగా మారింది. ఈ ర్యాలీ పట్టణంలోని మెయిన్ బజార్ టేకుల బస్తి, కన్నాల బస్తి, కన్నాలపై ఓవర్ బ్రిడ్జి మీదుగా బాబు క్యాంపు బస్తీ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతిష్టాపన యాగపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, మాజీ ఆప్కో చైర్మన్ జగన్, మాజీ మున్సిపల్ చైరమన్ వసుల సునీతా రాని-మహేష్, పద్మశాలి సమాజం నాయకులు సిల్వేరి నర్సింగం, చిడిరాల బావనరుషి తదితరులు పాల్గొన్నారు.

# వైహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యాక్షులుగా కొండయ్య యాదవ్

జగిత్యాల,ప్రభాతవార్త :

యాదవ హక్కుల పోరాట సమితి యువజన విభాగం జిల్లా ఉపాధ్యాక్షులుగా బత్తుల కొండయ్య యాదవ్‌ను నియమిస్తూ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొక్కెర మల్లేష్ యాదవ్ నియమించారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాల జిల్లాలో యాదవ హక్కుల పోరాట సమితి విస్తరణలో భాగంగా యువజన విభాగ విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టామని మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు.అందులో భాగంగా యువజన విభాగంలో జిల్లా ఉపాధ్యాక్షులుగా కొండయ్య యాదవ్‌ను నియమించాలని యాదవ హక్కుల పోరాటం,సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని మల్లేష్ యాదవ్ సూచించారు.తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కొండయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు దేవేంధర్ యాదవ్,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేష్ యాదవ్,వేములవాడ శ్రీనివాస్‌యాదవ్,రాములు యాదవ్,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## పర్యావరణహితమైన గృహాల ఎంపిక

మందమర్రి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ పర్యావరణహితమైన గృహాలను ఎంపిక చేయడం జరుగుతుందని మందమర్రి జియం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన ఉద్యోగులు తమ పేర్లను జియం కార్యాలంలోని ఎన్విరాల్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో నమోదు చేసుకోవాలని కోరారు ఈ ఎంపిక ప్రక్రియ తేదీ 02.05.2023 రోజున జరిగిందని గెలుపొందిన వారికి 05.06.2023 తేదీన జరగబోవు సింగరేణి సంబరాలు కార్యక్రమంలో బహుమతులు అందజేయడం జరుగుందని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9989945472సంప్రదించాలన్నారు.

## టీజి సెట్ 2023 ఫలితాల వెల్లడి

**-సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ సెట్ ఫలితాలు విడుదలయ్యాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, జనరల్ గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించిన టి.జి.సెట్-2023 ఫలితాలు సోమవారం విడుదయ్యాయి. పరీక్ష రాసిన విద్యార్థులు వెబ్‌సైట్‌లో ఫలితాలు చూసుకొని సీటు వచ్చిన వారు వెంటనే సంబంధిత సర్టిఫికెట్లతో గురుకులంలో అడ్మిషన్ పొందాలని ఆయన సూచించారు. జూన్ 10లోపు మొదటి లిస్టులో సీటు వచ్చిన వారు జాయిన్ కాకపోతే సీటు రద్దు చేయబడుతుందని తెలిపారు. సీట్ రాని వాళ్ళు రెండవ లిస్టు వరకు వేచి చూడాలని ఆయన సూచించారు.

## చెక్‌డ్యాంలతో రైతులకు పుష్కలంగా సాగునీరు

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని డివిజన్‌లోని మానేరు నదిపైన నిర్మాణం చేపట్టిన చెక్‌డ్యాం మూలంగా ఈ ప్రాంత రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం మండలంలోని అడవిసోమన్‌పల్లి గ్రామంలో శివారులోని మానేరు నదిపైన నిర్మాణం చేసి చెక్‌డ్యాంలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతపాలకులు రైతుల గురించి ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతుల గురించి ఆలోచన చేయటంతోనే నేడు మానేరు నదిపైన చెక్‌డ్యాంల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. మంథని డివిజన్‌లో అడవిసోమన్‌పల్లి వద్ద చెక్‌డ్యాం, అదేవిధంగా ఓదాల, గోపాల్‌పూర్, అడవిశ్రీరాంపూర్, ఓడేడ్ వద్ద మానేరు నదిపైన చెక్‌డ్యాంలను నిర్మించుకున్నామని ఖమ్మంపల్లి వద్ద, ఓడేడ్‌వద్ద మానేరుపైన వంతెనల నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. మానేరు నీరు వృధాగా పోకుండా దానిని రైతులకు సాగునీటిగా అందించటానికి ప్రభుత్వం కృషిచేసు ్తందన్నారు. కాటారంలో నేషనల్‌హైవేను తానే తీసుకవచ్చానని ఎమ్మెల్యే చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, కమాన్‌పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# సీఐటియూ ద్వారానే ఉద్యోగ కార్మికుల హక్కులు సాధ్యం

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



ఉద్యోగ, కార్మికుల హక్కులు సీఐటియూ ద్వారానే సాధ్యమవుతున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముంజం శ్రీనివాస్, అల్లూరి లోకేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటియూ కార్యాలయం వద్ద ఆ సఘం 53వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఐటియూ ఏర్పడి ఇప్పటికే 53 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని, కార్మికులను ఐక్యం చేసి సంఘం నిర్మాణం చేసి పోరాటాల దిశగా ముందుకెళుతూ ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం నిర్విరామమైన పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ఐక్యత, పోరాటాల నినాదంతో రాష్ట్రంలో అనేక కార్మిక సంఘాలు ఉద్యోగ భద్రత సాధించుకున్నాని, కేంద్ర రాష్ట్ర కార్మిక వ్యతిరేక నిదానాలను నిరసిస్తూ సమ్మెలు సదస్సులు ర్యాలీలు చేస్తూ కార్మికుల హక్కులను సాధిస్తున్నామని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 42 కేంద్ర కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడులుగా విభజించటం వల్ల కార్మిక వర్గం తీవ్ర అన్యాయానికి గురవుతుందని కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్లాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్, నాయకులు సుధాకర్, తిరుపతి, స్వరూప, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సీఐటియూ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సిర్పూర్ (టి), ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండల కేంద్రంలో ఐకెపి వీఓఏ ఉద్యోగుల నిరసన సమ్మె 44వ రోజుకు చేరుకున్న సమ్మె శిబిరం వద్ద సీఐటిఊ నాయకులు కృష్ణమాచారి జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ సీఐటియూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మికులందిరితో సమావేశం నిర్వహించడం జరిగింది. 1970లో సీఐటియూ ఆవిర్భవిం చినప్పటి నుండి నేటి వరకు కార్మికుల వెన్నంటే ఉంటూ వారి న్యాయమైన హక్కుల పరిరక్షణ కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం సీఐటియూ అని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మికుల కనీస వేతనాలు అమలు కొరకు సీఐటియూ పోరాడుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మండల సీఐటియూ కో కన్వీనర్ ఉమాదేవి అంగన్‌వాడీ రంగం నాయకులు అర్చన, జీజబాయి, మంగళ, శివాని, ఆశా వర్కర్ల నాయకులు నిర్మల, ఐకేపి వీఓఏ ఉద్యోగులు సాయి, అంబావతి, వెన్నెల స్వప్న, పద్మ పాండు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

**- మూడు గంటల పాటు నిలిచిపోయిన వాహనాలు**

మంథని - ప్రభాతవార్త



మంథని వ్యవసాయ మార్కెట్‌యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని వరిధ్యాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తడిసి ధాన్యాన్ని తరుగు లేకుండా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రైతులు ఆందోళన రాస్తారోకో చేపట్టారు. మంగళవారం తెల్లవారు జామున భారీవర్షం కురియటంతో మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న వరిధాన్యం పూర్తిగా తడిపోయింది. తమ ధాన్యాన్ని నెలల తరబడి యార్డులో ఉంచుకొని కొనుగోలు చేయటం లేదని వర్షంపడటంతో ధాన్యం తడిపోయి రంగుమారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులోని ధాన్యాన్ని వెంటనే కాంటా పెట్టుకోవాలని కాంటా పెట్టిన ధాన్యాని ౖ లారీల్లో తరలించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు రోడ్డుపైనుండి వెళ్లేది లేదని తేల్చిచెపా ్వరు. మార్కెట్ యార్డు ఎదురుగా దాదాపు 3గంటల పాటు రైతులు రాస్తారోకో చేయటంలో అటు గ ంగాపురి వైపు ఇటు మంథని వైపు బారీగా వాహనాలు నిలిచిపోయాయి, రైతులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకుని వారిని ఎంత వారించినను వినలేదు. తమకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదని చెప్పటంలో పోలీసులు ఏం చేయలేకపోయారు. శాంతియుతంగా రైతులు ఆందోరుళన చేయటంలో పోలీసులు కూడ ప్రేక్షక పాత్ర పోషించాలి ్స వచ్చింది. ఎస్సై వెంకటేశ్వర్లు ఉన్నతాధికారులతో మాట్లాడించినను వారు శాంతించలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాహసీల్దార్ బండి ప్రకాశ్ , ఆర్ఐ రాజిరెడ్డి రైతుల వద్దకు చేరుకుని వారి సమస్యలను విన్న తరువాత డిఎస్‌వోతో మాట్లాడి నేరుగా రైతులతో మాట్లాడించారు. రైతులు వారి సమస్యను చెప్పటంతో సొసైటీ సిఇవోతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేవిధంగా ఒప్పించారు. అదేవిధంగా రంగుమారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని తాహసీల్దార్ సూచించారు. లారీల సమస్య ప్రధానంగా ఉండటంతో లారీల సప్లై కాంట్రాకర్‌పైన తాహసీల్దార్ అగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సీజన్‌లో సదరు కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టడం జరుగుతుందని రైతులకు తాహసీల్దార్ హామి ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ రైతు ముస్కుల సురేందర్‌రెడ్డి, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, సింగిల్‌విండో చైర్మన్ రావికంటి సతీష్,, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, నాయకులు పోలు శివ, గుండా రాజు, అయిలి ప్రసాద్, భండారి వరప్రసాద్, పెంటరి రాజుతో పాటు రైతులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డ్ గ్రహీతకు అన్ని రకాల చేయూత

**- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



పద్మశ్రీ అవార్డు గ్రహిత కనకరాజుకు అన్ని రకాల చేయూత అందిస్తామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కును కలిసిన పద్మశ్రీ అవార్డు గ్రహిత కనకరాజుతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన మాట్లాడుతూ అవార్డు గ్రహీతకు గతంలో ఇచ్చిన అన్ని రకాల చేయూత అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో నివాస స్థలం చేటాయించడం జరుగుతుందని, జైనూర్‌లో వ్యవసాయ భూమిని అందిస్తామని అన్నారు. అలాగే ఇతర అభివృద్ధి పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణ పద్మవాలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కృష్ణవేణి హైస్కూల్‌లో మంగళవారం పద్మశాలీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ హాజరయ్యారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రానికి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మచ్చ ప్రభాకర్ తొలిసారిగా కాగజ్‌నగర్ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా వారిని కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో పద్మశాలీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కుడికాల రాజమౌళి, సంఘం నాయకులు కేదారి, సిందం చంద్రయ్య, నల్ల కనకయ్య, గుల్లపల్లి ఆనంద్, పొన్న స్రవంతి, ఎనగంటి రమాదేవి, ఆడెపు సునీతీ, మామిడాల మమత, మల్లయ్య, గుల్లపల్లి లావణ్య, చిప్ప మౌనిక, దోమల సురవర్ధన్, మాచర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు .

# క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణి చేసిన ఎస్ఐ

వాంకిడి, ప్రభాతవార్త :



వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామంలో ఎస్ఐ డోలకాసి సాగర్ క్రీడాకారులకు మంగళవారం వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు, చెడు మార్గాల వైపు పోకుండా సన్మార్గంలో ప్రయాణించి ఉన్నత శివరాలు అధిరోహించాలని సూచించారు. యువత ఆటల్లో రాణించి ఉన్నత చదువులు చదువుకోవాలని, రానున్న రోజుల్లో ఉద్యోగ నోటిఫికేషన్‌లు వస్తున్న తరుణంలో చక్కగా చదువుకొని నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించాలని అన్నారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజ్‌కుమార్, గ్రామ సర్పంచ్ గంగారాం, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యకు పరిష్కారం చూపాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



గామంలో నెలకొన్న నీటి సమస్యకు పరిష్కారం చూపాలని ఎంపీపీ మల్లికార్జున్ వద్ద మొరపెట్టుకున్నారు. మంగళవారం మండలంలోని తుంపల్లి గ్రామం గూడెంఘాట్‌లో బోయిన వల్లవాడలో బోర్‌వెల్‌కు పంపు బిగించాలంటూ మహిళలు ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా వేసిన బోర్‌వెల్‌కు పంపు బించాలని కోరారు. దీనికి స్పందించిన ఎంపీపి నూతన బోర్‌వెల్‌కు త్వరలో పంపు బిగించనున్నట్లు మహిళలకు హామీ ఇచ్చారు.

# ఉద్యమాన్ని నీరుగార్చాలని చూస్తే ఊరుకోం

**-బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రేణుకా సిమెంట్స్ భూ నిర్వాసితుల ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలని చూస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆమె నివాసంలో భూ నిర్వాసితులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ భూ నిర్వాసితులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ భూ నిర్వాసితుల కోసం న్యాయంగా పోరాటం చేస్తూంటే అక్రమ కేసులతో జోగురామన్న భయ పెట్టాలని చూస్తున్నారని, జోగురామన్నకి మేలు చేసేలా ఎవరూ ఉద్యమం చేస్తున్నారో, జోగురామన్న వైఫల్యాల మీద ఎవరో పోరాడుతున్నారు అనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అలాగే కొంత మంది రైతులను పక్కదారి పట్టించే విధంగా ప్రయత్నిస్తున్నారని, కావాలనే ఉద్యమం ముసుగులో గొడవలు సృష్టించాలని చూస్తున్నారని, ఇలాంటి పనులు మానుకోవాలని, ఉద్యమం చేస్తే రైతులకు లాభం చేకూరేలా ఉండాలి కానీ నష్టం చేయకూడదని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో భూ నిర్వాసితులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఇంజన్ నుంచి పొగలు

నేరడిగొండ,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని నిర్మల్ నుంచి కిన్వాట్ వెళ్తున్న ఆర్టీసీ బస్ నేరడిగొండ మండల కేంద్రం సమీపంలోని వడూర్ రహదారి బ్రిడ్జి వద్దకు రాగానే ఒక్కసారిగా ఇంజన్ నుంచి పొగలు చిన్న మోతాదులు మంటలు చెలరేగాయి. వడూర్ బ్రిడ్జి పక్కనే ఉన్న శ్రీమన్ కూల్ డ్రింక్ షాప్ వ్యాపారి పొల్కం ప్రవీణ్ గమనించి ఆర్టీసీ బస్ డ్రైవర్ వద్దకు పరిగెత్తి బస్ కింద నుంచి మంటలు వస్తున్నాయి. పొగలు వస్తున్నాయి అని చెప్పగా ప్రయాణికులకు బస్సులో నుంచి కిందకు దింపేసి పక్కనే ఉన్న చాయ్ హోటల్ నుంచి నీళ్లు తెచ్చి మంటలు ఆర్పేశారు. ఆందోళన పడుతున్న ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేదని ధైర్యం చెప్పారు. ప్రమాదం జరగకుండా జాగ్రత్త పడ్డారు. ప్రయాణికులక ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చాకచక్యంగా వ్యవహరించారు. మంటలను ముందుగానే గమనించి ఆర్టీసీ డ్రైవర్‌కు చెప్పినందుకు శ్రీమన్ కూల్ డ్రింక్స్ వ్యాపారి పోల్కం ప్రవీణ్‌కు ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు మరింత చేరువైన బీజేపీ

**-తెలంగాణలో బీజేపీయే ప్రత్యామ్నాయం**

**-బీజేపీ జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం 9ఏండ్ల విజయవంతమైన పాలనను కొనసాగించిందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ ఆలోచనతో మోడీ ప్రభుత్వ 9ఏండ్ల ప్రయాణం ఇప్పటికే దిగ్విజయంగా పూర్తి చేసుకుందని, దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వ పనితీరుపై పూర్తి విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని బీజేపీ ప్రజల మనసుగెలిచి మరింత చేరువైందని బీజేపీ రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ 9ఏండ్ల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ జాతీయ నాయకత్వం ఈనెల 30 నుంచి నెలరోజుల పాటు మహా సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు.

## మే 31న సదరం స్లాట్ బుకింగ్

**-డిఆర్‌డిఓ వి.శ్రీధర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం మే 31న బుధవారం ఉదయం 11.35గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు జూన్ 1, 15వ తేదీల్లో నిర్వహించే క్యాంప్ స్లాట్‌ల కోసం, దృష్టి లోపం ఉన్న వారు జూన్ 8 నాటికి స్లాట్ కోసం, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వ ఆరు జూన్ 14వ తేదీన స్లాట్ కోసం, విన ఇకిడి లోపం ఉన్న వారు జూన్ 22నాటికి స్లాట్ నమోదు కోసం, మే 31న ఉదయం 11.35 గంటల నుంచి మీ సేవా కేం ద్రాల్లో స్లాట్‌నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రశీదులతోపాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్**

జైనథ్, ప్రభాతవార్త:



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆనంద్‌పూర్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ రైతు, యువత డిక్లరేషన్లపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## శబరి మాత విగ్రహ ఊరేగింపు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో శబరి మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మూడు రోజులు పాటు వేదమంత్రాలతో భాజాభజంత్రీలు, నృత్యాలు, అన్నదాన కార్యక్రమాలతో నిర్వహిస్తున్నారు. మొదటి రోజులో భాగంగా నిర్వహించిన శబరిమాత విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో శబరిమాత ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అతిథి తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ పాల్గొన్నారు. అంతేకాకుండా గ్రామ సర్పంచ్ పెంట వెంకటరమణ, సర్పంచ్ యొక్క సోదరుడు పెంట భోజన్న, సరపాని మహేందర్‌రెడ్డి, సరపాని రవీందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ వార్త**

**మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్**

## ఇంద్రదేవికి ఆదివాసీల విత్తన పూజలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసీ ఆరాధ్య దైవం ఇంద్రదేవి వద్ద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఆదివాసీలు తరలివచ్చి విత్తన పూజలు చేశారు. ఇంద్రవెల్లి మండలం నుంచి డొంగర్‌గావ్, వడగావ్ గ్రామాలతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ ఉట్నూర్, నార్నూర్ పలు గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి విత్తన పూజలు చేశారు. చిరుధాన్యాలతో నైవేద్యాలు సమర్పించి పడి పంటలు మంచిగా పండాలని ఇంద్రదేవికి వేడుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయల పూజారి చాహకటి సూర్యరావు, ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కుమారి గ్రామంలో మంగళవారం కుమారి గ్రామ సర్పంచ్ రాజు యాదవ్ చేతుల మీదుగా కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం నరేష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్, వైద్య సిబ్బంది రామ్ నరేష్, సాయన్న, సిస్టర్ రాణి, ఆశ వర్కర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్ మాట్లాడారు. ఎప్పుడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, కంటి పరీక్షలు చేసిన తర్వాత ఏదైనా లోపం ఉన్నట్లయితే కంటి అద్దాలు వాటికి సంబంధించిన వైద్యం ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తెలిపారు.

## అంబేద్కర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కాంబ్లే ప్రజ్ఞాశీల్

ఉట్నూర్, ప్రభాతవార్త:



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ ఎన్నికలలో అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కాంబ్లే ప్రజ్ఞశీల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా కాంబ్లే ప్రజ్ఞశీల్‌ను మంగళవారం నేతకానీ యువజన సంఘం అధ్యక్షులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని దళిత సమస్యల పట్ల మరింత దూకుడుగా పని చేస్తారనే విశ్వాసాన్ని తెలియజేశారు.

# ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

తంగళపల్లి, ప్రభాతవార్త :



ఉపాధిహామీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతుందని సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ నాగరాజు అన్నారు. తంగళపల్లి మండలం బతుకమ్మ చెరువు వద్ద జరుగుతున్న ఉపాధిహామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం బృందం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తీవ్రమైన ఎండలో కూడా ఉదయం సాయంత్రం పనిచేయాలని ఆదేశించడం అదే క్రమంలో రోజుకు రెండుసార్లు ఫోటోలు తీయడం ఎంతవరకు సమంజసం అని, తక్షణమే రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. గత మూడు నాలుగు మాసాలుగా ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ కూలీలు రోజుకు రెండు పూటల పనిచేసినా 100 నుండి 200 వరకు కూడా వేతనాలు రావడం లేదని వెంటనే కనీస వేతనాలు అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా ఆలోచన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెదతానిపెల్లి మల్లేశం, శ్రీనివాసు, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలో సిఐటియు



మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గోవిందు లక్ష్మణ్ చేతుల మీదుగా సిఐటియు జెండా ఆవిష్కరిం చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ 1970 మే 30వ తేదీన ఐక్యత, పోరాటం, అనే నినాదంతో కార్మిక వర్గాన్ని దోపిడీ నుండి రక్షించడం కోసం, దోపిడీ లేని సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. నాటి నుండి నేటి వరకు గత 53 సంవత్సరాల కాలంగా దేశంలోని అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తున్న ఏకైక సంఘం సిఐటియు అన్నారు. ప్రస్తుత పాలకులు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాఇన్న- కార్మిక సంఘాలను ఎప్పటికప ఉపడు ఐక్యం చేస్తూ పోరాటాలు, ఉద్యమాలు చేపడుతూ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. తంగళపల్లి మండలంలో కూడా వివిధ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని రంగాల కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని మండలంలోని కార్మిక వర్గాల ప్రజలందరికీ ఎల్లప్పుడూ సిఐటియు జెండా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, సిఐటియు మండల నాయకులు అన్నల్‌దాస్ గంగాధర్, గోరంతల రాజమల్లు, మర్కటి నర్సయ్య, అవదూత హరిదాస్, సతీష్, వేణు, శ్రీనివాస్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఎస్‌హెచ్‌జి బ్యాంక్ అనుసంధాన కార్యక్రమం 3వ పని తీరుకు అవార్డు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్‌హెచ్‌జి బ్యాంక్ అనుసంధాన కార్యక్రమంకు 3వఉత్తమ పని తీరు అవార్డు పొందిందిజ. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పిఆర్ ఆర్‌డి ప్రిన్సిపల్ సెక్రటరీ చేతుల మీదుగా డిఆర్‌డివో గౌతం రెడ్డి అవార్డు అందుకున్నారు.

## మత్స్యసహాకార సంఘం అధ్యక్షుడు క్రాంతిని అభినందించిన ఈటెల

మంథని - ప్రభాతవార్త



మంథని మత్స్యసహాకార సంఘం అద్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పోతరవేన క్రాంతి కుమార్‌ను మంగళవారం బిజెపి నాయకులు హుజూరాబాద్ ఎమ్మెలే య ఈటెల రాజేందర్ అభినందించి శాలువతో సన్మానిం చారు. మత్స్యకారుల అభివృద్ధికి క్రాంతిచేస్తున్న కృషిని ఆయన అభినందించారు. మంథని ప్రాంతానికి సంబంధించిన మత్స్య కారులకు సహాయ సహాకారాలను అందించటానికి తాము సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ఐక్యత కోసం పాటుపడేవారు ముందుకు రావాలన్నారు. మత్స్యసహాకార సంఘం ఎన్నికలను ఏకగ్రీవంచేసుకోవటం ముదిరాజ్‌ల ఐక్యతను చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి పట్టణ అధ్యక్షుడిగా తడుక భాను

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బహుజన సమాజ్ పార్టీ సిరిసిల్ల పట్టణ నూతన అధ్యక్షుడిగా తడుక భాను జిల్లా కార్యనిర్వహక కమిటి సభ్యులు ఇంచార్జ్ అరుకల రమేష్ నియమించారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడి భానుకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణానికి చెందిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన యబైమంది బహుజన సమాజ్ పార్టీలో చేరారు. రాష్ట్ర పార్టీ సలహా కమిటి సభ్యులు ఎనగందుల వెంకన్న పార్టీ కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజ సమాజం కోసం ఆర్ఎస్ ప్రవిణ్ కుమార్ కృషి చేయడం జరుగుతుందని అన్నారు. 52శాతం బీసిలకు 70 అసెంబ్లీ సీట్లను కేటాయించి నాయకత్వం బలపరుచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి మహేందర్, యారపు రాజబాబు, లింగంపల్లి మదుకర్, నరేందర్, అంజనేయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్స్ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

పాలకుర్తి, ప్రభాతవార్త.



అంతర్గాం ఫ్యాక్స్ చైర్మన్ పాలకుర్తి మండలం జయ్యారం గ్రామానికి చెందిన మామిడాల ప్రభాకర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల ఫ్యాక్స్ చైర్మన్ ప్రభాకర్ తండ్రి వీరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రభాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చందర్ వీరయ్య మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### - మున్సిపల్ చైర్‌పర్సన్ శైలజ

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను మంథని మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ తెలిపారు. మంగళవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. జూన్ 2నుండి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకునేవిధంగా చూడాలన్నారు. దీనికి ప్రజలు సహాకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కమీషనర్ శారదతో పాటు కౌన్సిలర్లు, కోఅప్షన్‌సభ్యులు పాల్గొన్నారు.

### ఉస్మాన్‌పురలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

మంథని మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌పురలో గత కొద్దిరోజుల నుండి మంచినీటి సరఫరా సమస్య ఎదురుకావటంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంచినీటిసమస్యను పరిష్కరించాలని ఉస్మాన్‌పుర ప్రజలు మున్సిపల్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకరావటంతో మంగళవారం ఉస్మాపుర ప్రాంతాన్ని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే ఉస్మాన్‌పురలోమంచినీటి సమస్యలేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## సుందరంగా ముస్తాబైన నంది కమాన్ కూడళి

### - అభివృద్ధి చేసిన కూడలి ఫోటోలను ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేసిన మంత్రి కేటిఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



వేములవాడకు సరికొత్త అధ్యాత్మిక శోభ చేకూరింది. నందికమాన్ కూడలి, కొండగట్టు జంక్షన్ జిల్లా కలెక్టర్ మార్గదర్శనం మేరకు మున్సిపల్ అధికారులు సుందరంగా ముస్తాబు చేశారు. ఇటివలే అభివృద్ధి చేసిన నంది కమాన్ కూడళి ఫోటోలను మంత్రి కేటిఆర్ తన ట్విట్టర్ ఖాతలో మంగళవారం ఫోస్ట్ చేశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి ఆలయానికి సరికొత్త అధ్యాత్మిక శోభ నంది జంక్షన్ స్వాగతం పలుకుతోంది... అంటు మంత్రి కేటిఆర్ తన ట్విటర్, ఫేస్‌బుక్, సదురు ఫోటోలను పోస్ట్ చేశారు. కలెక్టర్ గుడ్ జాబ్ అంటూ మంత్రి కేటిఆర్ అభినందించారు.

## సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఆచార్యుల సందర్శన

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనితోపాటు జిడికె 11వ గనిని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఆచార్యులు వి. రేణుక, ఎస్. మాధవి, కె. ఆశాజ్యోతి మంగళవారం సందర్శించారు. ఈ సంద్ ర్భంగా వారు కార్మికులతో మాట్లాడుతూ కొత్తగూడెం సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో కార్పొరేటర్ కళాశాలకు ధీటుగా నాణ్యమైన విద్య బోధన, మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. తక్కువ ఫీజుతో మంచి విద్యా బోధన అందిస్తున్న సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో కార్మికులు, ఉద్యోగులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో అధికారులు డి. రమేష్‌బాబు, పి. శ్రీనివాస రావు, ఎ. శివకుమార్, జి. హనుమంత రావు, సుంకరి నారాయణ, వసీం అక్రం, జి. రవీందర్, నాయిని శంకర్ తదితరులున్నారు. ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎఓలు, ఎఈఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# తడిసిని ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

సోమవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం వర్షంతో తడిసి ముద్దయింది. స్పందించిన నిర్మల్ జిల్లా సోన్ మండల భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండలంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మండల తహసిల్దార్‌కు తడిచిన ధాన్యంను బేషరతుగా కొనుగోలు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వరిధాన్యం తరలింపు విషయంలోఅధికారులు అలసత్వాన్ని నిలదీశారు. తాలు తప్ప పేరుతో క్వింటాల్‌కు 10 కిలోల చొప్పున రైతుల ధాన్యంలో తరుగు తీస్తున్నారని, వరిధాన్యం రక్షణ కొరకు తాడిపత్రిలనఉ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి 40 రోజులు



గడుస్తున్నా ఇంత వరకు 30 శాతం కూడా కొనుగోలు జరుగలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లారీల కొరత, హమాలీల కొరత అంటూ రైతులను బ్లాక్‌మేయిల్ చేస్తూ రైతుల వద్ద అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మార్వో హిమబిందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రవీణ్‌కు రైతులు సమస్యలను తెలుపడం జరిగిందని, వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని విన్నవించినట్లు తెలిపారు. లారీలకు ఎటువంటి అదనపు డబ్బులు తీసు కోమని, పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని డీటీ రైతులకు హామీ నిచ్చారు. పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే నేషనల్ హైవేపై రైతులతో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని పార్టీ తరపున ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో మండల బీజేపీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ఎంపిపి హరీష్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు మార గంగారెడ్డి, నరేష్, రవి, సంతోష్, శ్రీనివాస్, వర్మ, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడోసారి అధికారం మనదే

## -దండేపల్లి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో దండే విఠల్

**దండేపల్లి, ప్రభాతవార్త**

సిఎం కేసిఆర్ పేదల ప్రజల సంక్షేమమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని వచ్చే అసెంబ్లి ఎన్నికల్లో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంగళవారం ముత్యంపేటలోని ఏఎల్ఆర్ గార్డెన్‌లో దండేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షమాన్ని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అడ్డగోలు విమర్శలు చేస్తున్నాయని



మండిపడ్డారు. వారి కుట్రలు, కుతంత్రాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కులవృత్తుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిజేయాలని నిర్ణయించిం దన్నారు. యాదవులకు గొర్రెలు, ముది రాజులకు చేప పిల్లలు పంపిణీ చేస్తున్నా మని, రైతు బంధు పథకంతో రైతులు రాజులుగా మారారని అన్నారు. ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ మంచిర్యాల నియోజకర్గం వ్యవసాయం పై ఆధారపడి ఉన్న ప్రాంతం కాబట్టి రైతుల కోసం గూడెం ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి సుమారు ముప్పై వేల ఎకరాల భూమికి సాటునీరు అందించి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నడిపెల్లి విజిత్ కుమార్, ఎంపిపి గడ్డం శ్రీనివాస్, రైతు బంధు జిల్లా కో ఆర్డినేటర్ మోటపలుకుల గురువయ్య, వైస్ ఎంపిపి పసర్తి అనిల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు చుంచు శ్రీనివాస్, బండారి వెంకటేష్, గూడెం నెల్కి వెంకటపూర్ సహకార సంఘం అధ్యక్షులు బెడద సురేష్, కాసనగొట్టు లింగన్న, మాజీ ఎంపిపలు ముత్తే రాజమల్లయ్య, బండారి మల్లేష్, మాజీ వైస్ ఎంపిపి ఆకుల రాజేందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దాంకా లక్ష్మణన, మహిళ అధ్యక్షురాలు దోరిషెట్టి లత, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్తే రాజన్న, కొంగల నవీన్, గాండ్ల నరేషన, అల్లంల సంతోష్, పుట్టపాక తిరుపతి, ధమ్మ సునీల్, పత్తిపాక సంతోష్, నలిమెల మహేష్, నలిమెల సుధీర్, అఖిల్, గొల్లపెల్లి అజయ్, గోర్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య ఉత్పత్తుల ఆహార మేళ (షిఫ్ ఫెస్టివల్)

**మంచిర్యాల, ప్రభాతవార్త**

తెలంగాణా ప్రభుత్వం మత్స్యశాఖ కమిషనర్ ఆదేశాల ద్వార ప్రజలకు చేపల ద్వార వివి రకాలైన ఆహార ఉత్పత్తులు వాటి నుంచి వచ్చే పోషక విలువలు వివిధ రకాల రుచులు పరి చయం చేయుటకు వినూత్నమైన కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా జూన్ 8,9,10-2023, మంచిర్యాల జిల్లా యందు జెపి బాయ్స్ హైస్కూల్ మైదానం నందు "ఫిష్ ఫెస్టివల్" నిర్వహించబడును. ఈ కార్యక్రమం మూడు రోజు పాటు జరుగును. ఈ మూడు తేదీలలో 10 స్టాల్ల యందు వివిధ రకములైన, రుచికరమైన చేపలు, రొయ్యల వంటలు ఏర్పాటు చేయబడును. కావున అనుభవం కలిగినవారు,



ఔత్సాహికులు తమ వంటల నైపుణ్యం ద్వార వివిధ రకములు తయారు చేసి ప్రదర్శించుటకు మత్స్యశాఖ అవకాశం కలిపిస్తుందని జిల్లా మత్స్యశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. కావున ఆసక్తి కలిగినవారు ఈ కార్యక్రమంలో పాల్గొనటుకు ముందస్తుగా మత్స్యశాఖ కార్యాలయం నందు దరఖాస్తులు జూన్2 తేదీలోపు ఇవ్వవలసినదిగా ఆహ్వానించడం జరిగింది.

**1. ఎన్‌టిహెచ్‌ఎం నందు శిక్షణ పొందిన మహిళలు**

**2.మహిళా మత్స్యకారులు, మహిళా మత్స్యపారిశ్రామిక సంఘాల వారు**

**3.మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు**

**4.ఆసక్తిగల స్ట్రీట్ ఫుడ్ వెండోర్స్**

ఈ కార్యక్రమం ద్వార వివిధ రుచులతో పాటు, ఉపాధి అవకాశం కూడా లభిస్తుందని ఆశించడం జరిగింది. కావున అనుభవజ్ఞులు, ఔత్సాహికులు ఈ కార్యక్రమం నందు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది...

# ఎమ్మెల్యే-జడ్పిటిసి మధ్య తీవ్ర వాగ్వాదం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ సర్వసభ్య సమా వేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్, జడ్పిటిసి జానుభాయి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రజా సమస్యలను గొంతెత్తి జిల్లా జడ్పి మీటింగ్‌లో పెంబి జడ్పిటిసి జానుబాయి రమేష్ అధికిఆరులను నిలదీశారు. ఖానాపూర్ నియోజకవర్గంలో రైతులు పండించిన వరి పంట, తాలు, తప్ప తరుగు పేరిట కిలోల కొద్ది రైస్ మిల్లర్లు కోతలు విధిస్తున్నారని, అంకెన, రాయదారి, పోచంపల్లి, గోదుమల్ల, అనుసంధానంగా ఉన్న పస్పుల బ్రిడ్జి పున: నిర్మాణం చేయరా ? గంగాపూర్ బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు, మందపెల్లి రాజూరా రోడ్, దొత్తివాగు, బ్రిడ్జి పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని జడ్పిటిసి జానుబాయి అధికారులను అడుగుతుండగా ఎమ్మెల్యే రేఖానాయక్ మధ్యలో జోక్యం చేసుకున్నారు. వడ్లు కటింగ్ చేయడం లేదు, ప్రజలకు సమస్యలే లేవని చెప్పడంతో ఎమ్మెల్యే రేఖా జడ్పిటిసి జానుబాయి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఓ దశలో మైక్ విసురు కున్నంత సీన్ కనిపించింది. మూడు నెలల్లో పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం నేలపై కూర్చుని నిరసన తెలిపారు. ఆమెకు మద్దతుగా ప్రతిపక్ష జడ్పిటిసిలు మద్దతు తెలిపారు.

# రేవంత్‌రెడ్డిని కలిసిన ఆడే గజేందర్

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



టీపీసీసీ అధ్యక్షుడు మల్కాజ్గిరి ఎంపీ శ్రీ రేవంత్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. పార్టీ చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి చర్చించారు. అలాగే రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ తరపున మరిన్ని కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని, వాటన్నింటికీ సిద్ధంగ ఉండాలని, ప్రజా సంక్షేమ కోసం ప్రజల తరపున ముందుండి ప్రభుత్వంతో పోరాటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని నియోజక వర్గంలోని జరుగుతున్న అన్ని కార్యక్రమాలను టీపీసీసీ గమనిస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పడం జరిగింది. అలాగే పార్టీ కోసం మరింత కష్టపడాలని, కష్టపడ్డ వారి టీపీసీసీ అధ్యక్షుడిగా అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు. అలాగే జూన్ 18న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలో నియోజక వర్గంలో 20వేల మంది యువతీ యువకులను పాల్గొనేలా చేయాలని చెప్పడం జరిగింది.

# వర్షాకాలం దృష్ట్యా ప్రత్యేక చర్యలు

## -మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా పారిశుధ్యంపై మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన చర్యలు, నిరంతర పారిశుధ్య పనులకు సంబంధించిన అంశాలను మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ పర్యవేక్షించారు. పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా కలియ తిరుగుతూ స్థానికంగా చేపడుతున్న పనుల తీరును పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గానూ సంబంధిత అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశించారు. స్థానిక ద్వారకానగర్, ఖుర్షాపూర్, పంజాబ్‌చౌక్, మహాలక్ష్మీవాడ, తాటిగూడ, పిట్టలవాడ తదితర కాలనీలలో పర్యటించి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు అంటురోగాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త వంటి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఎస్సై నరేందర్ బండారి సతీష్, ఆకుల ప్రవీణ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాలపై సమీక్ష సమావేశం

**మందమర్రి, ప్రభాతవార్త**



మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో 02.05.2023 వ తేదీన జరగబోవు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల కార్య క్రమాల గురించి సింగరేణి ప్రాతినిధ్యం సంఘం గుర్తింపు సం ఘాల నాయకులతో, అదే విధంగా మందమర్రి ఏరియ సంక్షేమ అధికా రులతో జియం జి.మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో నిర్వహించబోవు పలు కార్యక్రమాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులకు, అధికారులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు శంకర్ రావు, సి.వి రమణ, ఎ.ఐ.టి.యూ.సి నాయకులు సత్యనారాయణ, అక్బర్ అలీ, మల్లేష్, ఎస్.ఓ.టు.జియం రాజేశ్వర్ రెడ్డి, మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, అన్ని ఏరియాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.